# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, నవంబర్ 2023 8 పేజీలు


## పోలింగ్ స్టేషన్‌లో వసతులు పూర్తిచేసుకుని
# ఇంటింటికి ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు జండగి



16లో...

- పెరిగిన ప్రధాన పార్టీల అభ్యర్థుల దూకుడు
- బూత్‌ల వారీగా గడప గడపకు ప్రచారం



## ప్రచారాల జోరు...
# జనం బేజారు



**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచార జోరు పెరిగింది. ఎక్కడ చూసినా ప్రతిరోజు ప్రధాన రాజకీయ పార్టీల, నాయకుల ప్రచారాల జోరు నిత్యం కనపడుతుంది. ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నిత్యం గ్రామాలలో, పట్టణాలలోని వీధుల్లో ఉదయం నుంచి గడప గడపకు తిరుగుతూ ప్రచార హోరు, జోరు కొనసాగిస్తుండటంతో ఇండ్లలో ఉన్న జనం వారి ప్రచారాల తాకిడికి బేజారవుతున్నారు. మా పార్టీకి, మా గుర్తుకు ఓటు వేయాలంటూ ఇండ్ల చుట్టూ, వీధుల చుట్టూ అభ్యర్థుల, పార్టీల మానిఫెస్టో, కరపత్రాలు, ఫ్లకార్డులు, ఎన్నికల గుర్తుల బొమ్మలు చూపెడుతూ ప్రజలను వేళాపాళా లేకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు.

వివరాలు 2లో..

## రైతులకు భారమైన
# వరి కోతల వ్యయం



### నేలకొరిగిన వరిపంటతో పెరిగిన ఖర్చు

**నేరేడుచర్లటౌన్, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుత వానాకాలం పంట సాగులో ఈనెల మొదటి వారంలో కురిసిన వర్షాలకువీచిన ఈదురు గాలులకు వరి పంట నేలకొరగడంతో రైతులకు వరి కోతల వ్యయం పెరిగింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన సాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకపోవడంతో సాగు నీరు విడుదల కాలేదు. దీంతో ఆయకట్టు ప్రాంతంలో బావులు, బోర్లు, చెరువులు ఆధారంగా చేసుకొని రైతులు వరిపంట సాగు చేశారు.

2వ పేజీలో...



## గూడూరు టోల్గేట్ వద్ద 150కిలోల
# గంజాయి పట్టివేత

**డ్రైవర్ అరెస్ట్, కారు స్వాధీనం**

**భువనగిరి ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి నుండి మహారాష్ట్రకు కారులో 150 కిలోల గంజాయి ప్యాకెట్లను సరఫరా చేస్తున్న కారును బీబీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. డిసిపి రాజేష్ చంద్ర విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వెల్లడించారు. జనరల్ ఎన్నికలు జరుగుతున్న నేతపధ్యంలో వాహనాల తనిఖీలో భాగంగా బీబీనగర్ ఎస్‌ఐ ఆధ్వర్యంలో పోలీసులు గూడూరు టోల్గేట్ వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా

2వ పేజీలో...

# ప్రచారాల జోరు

మొదటి పేజీ తరువాయి

ఎక్కడ చూసినా ఆయా పార్టీ ల నాయకుల ప్రచారాల హోరు ప్రతిచోటా, నోటా కనిపిసు ్తంది, వినిపిస్తుంది. ఎన్నికల్లో ప్రచారాల కోసం ప్రధాన పార్టీలకు చెందిన ఛోటా మోటా నేతల తోపాటు అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధువులు ప్రతిరోజు ఈ ప్రచారాలలో పాల్గొ ంటూ మాకు ఓటు వేయండి, గెలిపించండి అంటూ ఓటర్లను చుట్టు ముట్టి గందరగోళం పెడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలను పార్టీ ప్రచారాలకు వాడుకుంటూ అదే కూలీ డబ్బులు తామే ఇస్తామంటూ గ్రామాల్లోని ఇండ్ల చుట్టూ తిప్పుతూ తమ పార్టీ ప్రచారాలకు వారిని వాడుకుంటున్నారు. చాలా చోట్ల యువకులను అన్ని రాజకీయ పార్టీల ను ప్రచారాలకు వాడుకుంటూ వారికి డబ్బు, మద్యం ఇస్తూ ఆ యువతను తాగుబోతులుగా ఈ ఎన్నికలలో ప్రచారాల కోసం మారుస్తున్నారు. ప్రధాన పార్టీలు ఇందుకోసం ప్రతిరోజు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు బూత్‌ల వారీగా డబ్బులు వెదజల్లుతూ ప్రచారాలను గడిచిన వారం రోజులుగా ఉధృతం చేశారు. దీంతో ఆ పార్టీ పోగానే ఈ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇండ్లలోకి వచ్చి ఓట్లను అభ్యర్థించడం చాలా చోట్ల గృహాలలో ఉంటున్న ప్రజలకు, వృత్తి వ్యాపారం చేసుకునే వారికి ఊపిరి సలపకుండా పనులు చేసుకోకుండా తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా హామీలిస్తుండటంతో వారికి ఇబ ్బం దిగా మారింది. ఈ ఎన్నికలు ఎపుడు అయిపోతాయో ఈ బాధలు ఎప్పుడు తొలుగుతాయో అని ప్రజలు తమ గోడును లోలోన వెళ్లగక్కుకుంటున్నారు. ఒకవైపు నాయకుల, కార్యకర్తల ప్రచారం, మరోవైపు ఆయా పార్టీల ప్రచార రథాల మైక్‌ల చప్పుళ్లతో గ్రామాలు, పట్టణాలలో ప్రజలు నిద్రలేచే పరిస్తితి ప్రతిరోజు కనపడుతుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల వల్ల గ్రామాల్లో, పట ్టణాలలో ప్రచారాల్లో పాల్గొనే వారి కోసం పార్టీల అభ్యర్థులు ఉదయం టిఫిన్ మొద లు రాత్రి భోజనాల వరకు అన్ని అందిసు ్తండటంతో ఇందులో పాల్గొనే నాయకులకు, కార్యకర్తలకు ప్రతిరోజు నిత్య కళ్యాణం, పచ్చ తోరణం మాదిరిగారోజులు ఆనందంగా గడిచిపోతునా ్నయి. ఒకవైపు ఎన్నికలు తొందరగా అయిపోతే బాగుండు అని ఓటర్లు కోరుకుంటుంటే ఇంకా కొన్ని రోజులు ఇలాగే ఉం టే తమకెంతో బాగుంటుంది అనే విధంగా ప్రచారాల్లో పాల్గొనే వారి ఆలోచన పరిస్థితి ఉంది. ఏది ఏమైనా ఎన్నికల ప్రచారాల కోసం ప్రతిరోజు ప్రధానపార్టీల అభ్యర్థులు లక్షల రూపాయల ను ఖరు ్చ పెడుతూ గెలుస్తామా, ఓడతామా అనే ఒత్తిడిలో రోజులు గడుపుతూ తప్పనిసరై ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్న పరిస్థితి ఎక్కడ చూసినా కనిపిస్తుంది.

## రైతులకు భారమైన వరి కోతల వ్యయం

మొదటి పేజ తరువాయి

ఉన్న నీటి వనరులతో వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెటి ్ట సాగు చేయగా ఈనెల మొదటి వారంలో కురిసిన వర్షాలకుమండలంలో సుమారు 3500 ఎకరాల వరిపంట నేలకొరిగింది. సాధారణంగా ఉన్న వరిపంట కోత కోయడానికి సుమారు ఒక ఎకరం వరి కోత యంత్రం ఒక గంటలో కోయడం పూర్తి చేయగా, నేలకొరిగిన పంట కోయడానికి సుమారు 3 గంటలపైన పడుతుండటంతో వరి కోతల యంత్రం సమయం ఎక్కువ పట్టడమే కాకుండా మబ్బులతో నిండిన వాతావరణం నెలకొనడంతో వరికోత యంత్రం ధరలు కూడా పెంచడంతో అన్నదాతలకు వరికోతల భారం మరింత పెరిగింది. ఈ సంవత్సరం సాగర్ నీరురాకపోయినా అందుబాటులో ఉన్న నీటి వనరులతోనే సాగు చేసిన రైతులకు అధిక దిగుబడి రావడ ం, ధర కూడా అనుకూ లంగా ఉండటంతో రైతులు సంతోషంగా ఉన్న సమయంలో ఊహించని విధంగా వర్షాలు రావడంతో వరి నేలకొరగడంతో వరి కోతలవ్యయం కూడా పెరిగింది. దీంతో రైతులు వరి కోతల కోసం ఎకు ్కవ డబ్బులు చెల్లించాల్సి రావడం, అలాగే వర్షాలు పడుతుండటంతో కోతలు త్వరితగతిన పూర్తి చేసుకో వాలని ఎక్కువ మొత్తం చెల్లిస్తూ వరి కోత యంత్రాల ద్వారా పంటను కాపాడుకునే



ప్రయత్నం చేస్తున్నారు. చాలాచోట్ల వాతావరణ పరిస్థితుల వల్ల వరి కోత య ంత్రాలకు డిమాండ్ పెరగడంతో అనేక మంది రైతులకు వరి కోత యంత్రాలు అందుబాటులో లేకుండా ఇబ ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది.

## గూడూరు టోల్గేట్ వద్ద 150 కిలోల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

తప్పుడు రిజిస్ట్రేషన్ గల ఎంహెచ్ఐ 2 జిఆర్ 711 నెంబరు గల కారు భువనగిరి నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా పోలీసులు అనుమానంతో తనిఖీ చేశారు. తనిఖీలలో కారులో అక్రమంగా సరఫరా అవుతున్న 150 కిలోల గంజాయి పొట్లాలు లభ్యమయ్యాయని డిసిపి వెల్లడించచారు. ఈ నేపథ్యంలో పోలీసులు డ్రైవర్ మహ్మద్ మహబూబ్‌ను అదుపులోకి తీసుకొని బీబీనగర్ తహసిల్దార్ పంచనామ చేయగా గంజాయి ప్యాకెట్లను, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కారు డ్రైవర్‌ను పోలీసులు విచారించగా రాజమండ్రిలో ఉండే రఘువీర్ రాయితో పరిచయం ఏర్పడ్డ కారణంగా గంజాయిని మహారాష్ట్రకు సరఫరా చేసి సాగర్ అనే వ్యక్తికి అందజేయాలని కోరిన నేపథ్యంలో గతంలో మూడు సార్లు సరఫరా చేసినట్లు డ్రైవర్ వెల్లడించారు. సరుకు చేర్చిన వెంటనే రూ.25వేలు తనకు ఇచ్చేవాడని, ఆక్రమంలోనే నాలుగోవ ట్రిప్పు ఉన్నది రమ్మని సమాచారం చేసిన నేపథ్యంలో రాజోలుకి వెళ్లి గంజాయి ప్యాకెట్లను కారులో వేసుకొని మహారాష్ట్రకు వెళుతున్నానని డ్రైవవర్ వివరించాడని డిసిపి తెలిపారు. బీబీనగర్ ఎస్ఐ అతని బృందాన్ని డిసిపి ప్రశంసించారు.




## పాఠం నేర్చుకున్న తర్వాతనే విద్యార్థులకు నేర్పించాలి

చిట్యాల,నవంబర్ 17, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుడు పాఠాన్ని నేర్చుకున్న తర్వాతనే విద్యార్థులకు నేర్పాలని విద్యాశాఖ రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యుడు శేష అన్నారు. శుక్రవారం చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కరుణాకర్‌రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఏ విధంగా రాయడం, చదవడం, వినడం అనే విషయాలన్ని వివరణ ఇచ్చారు. పాఠ్యపుస్తకాలు, వర్క్‌షీట్ అలైన్మెంట్ చేసుకోవాలని సూచించారు. ప్లాన్ ప్రకారం సోపానాలు ఉపయోగిస్తూ బోధన అభ్యసనా ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రాక్టీసు పీరియడ్‌లో విద్యార్థులను గ్రూప్స్‌లుగా వర్క్‌షీట్ చేయించాలని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రతివిద్యార్థి అర్థవంతంగా చదివేలా కృషి చేయాలని వారు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ, ప్రత్యేక



ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, సిఆర్‌పిలు జాన్, ప్రవళిక, మరియు అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌పోటీలకు ఎంపికైన మైనార్టీ గురుకుల విద్యార్థులు

దేవరకొండ,17నవంబర్,ప్రభాతవార్త:




రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌పోటీలకు దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14నుండి రామావత్ అరుణ్, అండర్ 17 కె.యశ్వంత్ , వి.చరణ్‌లు త్వరలో జరిగే తెలంగాణ స్టేట్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువున్న వీరు ఈ నెల 15న నడిగూడెం స్టేడియంలో ఫుట్‌బాల్ స్టేట్ లెవెల్ జట్టుకు సంబందించి ఎంపికలు జరగగా, అందులో వీరు సెలక్ట అయ్యారు. మొత్తం 18మంది ఎంపికకాగా, అందులో దేవరకొండ మండలం మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న రామావత్ అరుణ్, కె.యశ్వంత్ , వి.చరణ్ ,పి అక్షయ్ కృష్ణలు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల కోచ్ సంతోష్, ప్రిన్సిపాల్ సాదిక్ అలీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరచాలని కోరారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:



ప్రజలందరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ సూచించారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే విదంగా చైతన్య పరచాలన్నారు. ముఖ్యంగా యువకులు, పట్టణ ప్రాంతంలో ఉన్న వ్యక్తులు తప్పని సరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమలో మున్సిపాల్ సిబ్బంది అక్బర్, ఓటర్లు కాకునూరి అయ్యప్పరెడ్డి, వడ్డే శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాటి ఏకోనారాయణ మృతి

కట్టంగూర్, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలకేంద్రానికి ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి ఏకో నారాయణ(70) మృతి చెందారు. ఆయన మృతితో కట్టంగూర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. ఏకో నారాయణ కట్టంగూర్ మండలంతోపాటు నల్లగొండ జిల్లా కేంద్రంలో కూడా ఎన్నో ఏండ్ల క్రితమే ఎరువుల దుకాణాలను స్థాపించి దాదాపు ఎంతోమంది రైతులకు అన్నిరకాలు ఎరువులను, విత్తనాలను తమ నారాయణ ఏజెన్సీ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చారు. నారాయణ ఏజెన్సీ అంటే దాదాపు మండలంలో తెలియనివారు ఉండరనడంలో అతిశయోక్తిలేదు. ఆనాటి నుంచి నేటి వరకు మండలవ్యాప్తంగా ఉన్న రైతులకు నారాయణ ఏజెన్సీ ద్వారా ఏకోనారాయణ సుపరిచితులు. కాగా గుడిపాటి ఏకోనారాయణ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

# అన్నదానం మహా పుణ్య దానం: ఎస్సై లోకేష్ యాదవ్



-నాగులమ్మ దేవస్థానంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ



-ఘనంగా నాగుల చవితి వేడుకలు

మునగాల (ప్రభాతవార్త):

అన్నదానం మహా పుణ్యదానం అని ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్థాయిలో ఎదుటి వారి ఆకలి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ లోకేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాగులమ్మ దేవస్థానం నందు నాగుల చవితి సందర్భంగా దేవాలయ ఛైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరిల ఆధ్వర్యంలో 2000 మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉత్సవాలు వేడుకలు పండగలు మనకు పురాతనంగా సాంప్రదాయంగా వచ్చిన ప్రకృతి ఆనవాళ్ళని, వాటిని ప్రతి ఒక్కరు గౌరవిస్తూ సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని, దేవాలయాల నందు పండుగలు వేడుకల సందర్భంగా అన్నదానాల నిర్వహణ వల్ల ఎంతోమంది ఆకలి తీర్చిన వారం అవుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ వసంత దంపతులతో పాటు సీఐ సతీమణి హైమావతి, దేవాలయ ఛైర్మన్ దేవినేని శ్రీలత వీరి కుమారుడు దేవినేని త్రిలోక్ చౌదరి, నాగులమ్మ దేవాలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఛైర్మన్ దేవినేని శ్రీలత వారి కుమారుడు త్రిలోక్ చౌదరి, ఎస్ఐ లోకేష్ దంపతులు, సిఐ సతీమణి హైమావతిలను ఘనంగా శాలువాతో సన్మానించారు. గింజుపల్లి సురేష్, గింజుపల్లి రమేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

-నాగులమ్మ దేవస్థానం నందు వేకువజామున నుండే ప్రత్యేక పూజలు

శుక్రవారం నాగుల చవితి పర్వదిన సందర్భంగా వేకువజామున మూడు గంటల నుండి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక నాగులమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు నాగులమ్మ దేవస్థానం నందు పుట్టలో పాలు పోసి పాలు పండ్లను ప్రత్యేక నైవేద్యాలుగా నాగులమ్మకు ప్రసాదంగా పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

మునగాల (ప్రభాతవార్త):



శుక్రవారం మునగాల మండలం తాడువాయి గ్రామంలో కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్‌రావు గ్రామ సర్పంచ్ లోడంగి సంజీవ్ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ని మూడోసారి సీఎం చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్‌ని కోదాడ ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల తాడువాయి సొసైటీ ఛైర్మన్లు కందిమడ సత్యనారాయణ, తొగరి సీతారాములు, సోమపంగు సైదులు, తాడువాయి గ్రామ మాజీ సర్పంచ్ లాక్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కోలా ఆంజనేయులు, యువత అధ్యక్షుడు కోట వెంకన్న, మాతంగి వెంకటేశ్వర్లు, దేశగాని పాపయ్య, కోట వెంకటయ్య, సోమపంగు గోపి, వంశీ, లోడంజి నరేష్, కోల జోగయ్య, పేరాల వెంకన్న, ములుగురి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలకోవ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం

మునగాల (ప్రభాతవార్త):

శుక్రవారం కలకోవ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా సాగింది. గ్రామ ప్రజలకు పెద్దలకు మహిళలకు బిఆర్ఎస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్ల యాదవును అధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. కలకోవ గ్రామంలో ఈ ఐదు సంవత్సరాల్లో మలయ్య యాదవ్ నాయకత్వం గుడి బడి హాస్పిటల్ సీసీ రోడ్స్ ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపెల్లి వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గన్నా నరసింహారావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు అమరగని వీరభద్ర గౌడ్, వార్డు మెంబర్స్ మునగలేటి వీరబాబు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మునగలేటి నాగయ్య, కోఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, మండల చిన్న సైదులు, గ్రామ పెద్దలు అనంత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ వీరబాబు, యూత్ లీడర్స్ అమర్ గాని వీరబాబు, మునగలేటి శేఖర్, ముదిగొండ సైదయ్య, పనస శ్రీనివాస్, అమరన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

అనంతగిరి (ప్రభాతవార్త):



మండలంలోని ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతగిరి ఎస్ఐ అనిల్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు ప్రతి పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో నమోదయ్యే కేసులు చాలా తీవ్రతను కలిగి ఉంటాయని, అలాంటి కేసులు నమోదు కాకుండా సహకరించాలని అన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

-నాగేంద్రున్ని పుట్టల్లో పాలు పోసిన మహిళలు

-నాగదేవతల ఆదరణ

ప్రభాతవార్త సూర్యాపేట:

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాగుల చవితి వేడుకలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామున మహిళలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. నాగేంద్ర స్వామి పుట్టల్లో పాలు పోసారు. పండ్లు, పాలు నైవేద్యంగా సమర్పించారు. నాగ దేవతలను ఆరాధించారు. కార్తీక మాసంలో నాగుల చవితి వస్తున్నందున ఎంతో భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ నాగేంద్రుని పుట్టల్లో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయ అర్చకులు నాగుల చవితి ప్రాధాన్యతను తెలియజేశారు. పలు దేవాలయాల్లో మేలికలతో ఉన్న నాగేంద్రున్ని విగ్రహాలను పూజించారు. నాగుల చవితి రోజు నాగేంద్రుని శివ భావంతో అర్చిస్తే సౌభాగ్యవంతులు అవుతారని, సర్వ రోగాలు పోతాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలోనే అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. విష సర్ప పుట్టలను ఆరదించి, పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విష సర్పం కూడా శ్వేతత్వం పొంది అందరి హృదయాలలో నివసించే శ్రీ మహావిష్ణువుకు చల్లని ఆదిశేషువుగా మారి శేషపానుపుగా మారాలని కోరికతో చేసేదే నాగులచవితి. తీర్థ ప్రసాదాల వితరణతో కార్యక్రమాలు ముగిసాయి.



## లారీ ఢీకొని వ్యక్తి మృతి

తిప్పర్తి, నవంబర్ 17, (ప్రభాతవార్త):



శుక్రవారం ఉదయం మృతుడు బుగత అనిల్ తండ్రి జగన్నాథం అనునతడు హైద్రాబాద్ నుండి ఒంగోలుకు తన యొక్క యమహా బైక్ నెంబర్ టిఎస్ 08 జెపి 2683 గల దానిపై సర్టిఫికేట్లు తీసుకురావడం గురించి వెళ్తూ ఉదయం సుమారు 7.20 నిమిషాల సమయంలో తిప్పర్తి గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా వచ్చేసరికి అదే సమయంలో మిర్యాలగూడ వైపు నుండి వస్తున్న లారీ నెంబర్ యంహెచ్ 04జిఆర్2003 అయిన రిజ్వాన్‌ఖాన్ అతివేగంగా అజాగ్రత్తగా తన లారీని నడిపి ఎదురుగా వస్తున్న మృతుడి బైక్‌ను ఢీకొట్టడంతో మృతుడి కాళ్ళకు చేతులకు ప్రక్కటెముకలు విరిగి అక్కడికక్కడే చనిపోయాడు అని తండ్రి బుగత జగన్నాథం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ఎన్‌ధర్మ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మృతుడు నివాసం అంబేద్కర్ నగర్ దమ్మాయిగూడెం సికింద్రాబాద్ హైద్రాబాద్ చెందిన వ్యక్తి.

# వికలాంగుల బస్‌పాస్ మేళా

చండూరు,17నవంబర్,(ప్రభాతవార్త):

టిఎస్ ఆర్టీసి నల్లగొండ డిపోవారి ఆధ్వర్యంలో ఈ నెల 18 శనివారం ఉదయం వికలాంగుల బస్‌పాస్ మేళా చండూరు బస్టాండ్ వద్ద నిర్వహించ నున్న ఆర్టీసి వారు తెలిపారు. 4వేల రూపాయల పెన్షన్ పొందేవారు తమ సదరం సర్టిఫికెట్ల జిరాక్స్‌లు, ఆధార్ జిరాక్స్ ,ఒక ఫోటో, 50 రూపాయలతో స్థానిక బస్టాండ్ పాయింట్ వద్దకు రావాలని వారు కోరారు.ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి అక్టోబర్ నెలలో జరిగిన బదిలీల వల్ల ఇక్కడ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్ర వారం పాఠశాలలో వీడో ్కలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లినప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయురాలుఎల్.శ్రీనివాసరెడ్డి, వై.ఉపేందర్, సిహెచ్. నూతనుపూల మాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు కార్యక్ర ˆమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎంఈవో ఎంబి.దేవదానం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, భావిభారత పౌరులనుతీర్చిదిద్దే బాధ్యత వారిపై ఉందనా ్నరు. ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగంలా కాకుండా సేవా బాధ్యతగా గుర్తించి సమాజంలో విలువలను పెంచాలన్నారు. బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాలకు బదిలీపై వచ్చి బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు స్వాగతం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి



జయవాణిదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, అస్మాముబిన్, విజయలక్ష్మి, దీనారాణి, శైలజ, శేషగిరి, అన్వేష్, వసంతరావు, జనార్ధన్‌రెడ్డి, నాగేశ్వరరావు, అశోక్‌కుమార్, మున్నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఘనంగా నాగుల చవితి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

నాగుల చవితి పండుగ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంతోపాటు, మండలంలోని బూరుగడ్డ, అమరవరం, వేపలసింగారం, లక్కారం, లింగగిరి, శ్రీని వాసపురం, గోపాలపురం గ్రామాలలోని దేవాలయాలలో ఉన్న నాగమయ ్య పుట్టల వద్ద శుక్రవారం నాగుల చవితి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నాగుల చవితి పండుగ వేడుకలలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంతోపాటు గ్రామాలలోని నాగమయ్య పుట్టల వద్ద మహిళలు ఆవుపాలు, కోడిగుడ్డు, పూలు, పండ్లు, నాగ ప్రతిమలు సమర్పించి పుట్ట చుట్టూ ప్రదక్షణలు చేసిపత్యేక పూజలు చేశారు. ఈ నాగుల చవితిరోజు నాగసర్పాలను పూజించడం వల్ల సర్వరోగాలు, గర్భ దోషాలు తొలగిపోతాయని, కుటుంబంలో మంచి జరుగుతుందని భక్తులు భావిస్తా రు. ముఖ్యంగా



మహిళలు ఈ పర్వదినాన పగలంతా ఉపవాసం ఉండి పసుపు కుంకుమతో పుట్ట వద్దకు చేరుకొని పూజించి ధూప దీప నైవేద్యంలు సమ రి ్పస్తారు. తెల్లవారుజామునుంచే వందలాది మంది భక్తులు నాగుల చవితి పూజల కోసం పుట్టల వద్ద బారులు తీరిపూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.




## పిహెచ్‌డి పొందిన రామిశెట్టి శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన అర్ధశాస్త్ర ఉపన్యాసకులు రామిశెట్టి శ్రీనివాస్‌కు ఎకనామిక్స్ విభాగంలో పిహెచ్‌డి పట్టా లభించింది. డాక్టర్ రామిశెట్టి శ్రీనివాస్ ఎకనామిక్స్ సబ్జక్ట్‌లో ఆగ్రో ఎకనామిక్ కండిషన్ ్స ఆఫ్ ట్రైబల్ ఇన్‌ద తెలంగాణ స్టేట్ ఇన్ స్పెషల్ రిఫరెన్స్ యానాది అండ్ ఎరుకల కమ్యూనిటీ అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.రాధాకృష్ణ సారధ్యంలో తన పరిశోధన పూర్తి చేసి థీసిస్ సమరి ్పంచగా కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, యూనివర్సిటి అధికారులు ఆయనకు పిహెచ్‌డి పట్టాను అందజేశారు. కాగా రామిశెట్టి శ్రీనివాస్ ప్రస్తుతం నాగర్ కర్నూ ్నల్ జిల్లాలోని కల్వకుర్తి మోడల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు వార్డు లభించడం పట్ల స్నేహితులు, బంధువులు, అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు అందజేశారు.

## బక్కయ్య సేవలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ప్రాంతంలో సిపిఐ నాయకుడిగా, ఏఐటియుసి కారి ్మక నేతగా పని చేసి సేవలందించి అమరుడైన కామ్రేడ్ కుక్కడపు బక్కయ్య సేవలు మరువలేనివని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జెట్టి ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం ఆకసి ్మకంగా మృతి చెందిన కామ్రేడ్ కుక్కడపు బక ్కయ ్య మృతదేహంపై పూల మాలలు వేసి ఘనంగా పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బక్కయ ్య సేవలను కొనియాడి ఆయన మృతి పట్ల సంతాప ం వ్యక్ ్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతగాని సత్యనారాయణ, కౌన్సి లర్‌లు కారింగుల వి జయ వెంకటేశ్వర్లు, కెఎల్‌ఎన్.రావు, జక్కుల రమేష్, గుండా రమేష్, సోమగాని కృష్ణ, గోపనబోయిన వెంకటేశ్వర్లు, రామిశెట్టి రాము, పుట్టా నర్సి ంహా, బత్తిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ వాసికి పిహెచ్‌డి పట్టా

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఇనుకుర్తి అనిల్‌కుమార్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య ం, మరియు వ్యాపారనిర్వహణ విభాగంలో పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇనుకుర్తి అనిల్‌కుమార్ మాటా ్లడుతూ ఆచార్య సిహెచ్.రాజేశం పర్యవేక్షణలో చేసిన భారతదేశంలో సిమెంట్ పరి శ్రమ పనితీరు, తెలంగాణ రాష్ట ్రంలోని ఎంపిక చేసిన యూనిట్ల అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను కాకతీయ యూ నివర్సిటీ పిహెడి పట్టాను ప్రదానం చేసినట్లు తెలిపారు. పిహెచ్‌డి పట్టాను పొందిన అనిల్‌కుమార్‌కు స్థానికులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## అన్నదాన వితరణ

*త్రిపురారం,17నవంబర్,ప్రభాతవార్త:*



పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని దాతల సహకారంతో స్థానిక సాయిబాబా ఆశ్రమంలో శుక్రవారం మహాన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి , గురుస్వామి రాంబాబులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిరకాల మాలధారణ స్వాములకు సేవా, ధార్మిక సంఘాలు దాతల సహకారంతో ఇక్కడ ప్రతి రోజు మద్యాహ్నం మహాన్నదాన వితరణ (భిక్ష) కార్యక్రమంతో పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారావు, దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి, అనుముల సుదాకర్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు నవంబర్ 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా సామూహిక సహ స్రనామ కుంకుమార్చనలు, స్తో త్రపారాయణ ములు, అభిషేకములు, హారతులు, ఆకాశ దీపోత్స వములు, కార్తీక దీపోత్స వములు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఆకాశ దీపోత్స వములు, దీప ప్రార్ధనలు, కార్తీక దామోదర అభిషేకములు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్య లు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త*



నాగుల చవితి పండుగను నేరేడుచర్ల పట్టణం, మండలంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం,పాత నేరేడుచర్లలోని ఆంజనేయసా ్వమి దేవాలయంతోపాటు వివిధ గ్రామాలలో పాము పుట్టల వద్ద మహిళలు ఆవుపాలు, కోడిగుడ్డు, పూలు, పండ్లు, నాగ ప్రతిమ తదితరాలు సమర్పించి పుట్ట చుట్టూ ప్రదక్షణ చేసి భక్తి శ్రద్ధలతో పూజించారు. నాగుల చవితిరోజు సర్పాలనుపూజిస్తే సర్వరోగాలు, గర్భ దోషాలు తొలగిపోతాయని భావిస్తూ పగలంతా ఉపవాసం ఉండి పసుపు కుంకుమతో పుట్ట వద్ద పూజించి ధూప దీప వేద్యం సమరి ్పంచి అక్షింతలు చేతిలో పట్టుకొని పుట్ట చుట్టూ ప్రదర్శనలు చేశారు. నాగుల చవితి సందర్భంగా పూజా సామాగ్రి కొనుగోలు చేయడంతో దుకాణాలుసందడిగా కనిపించాయి.పాము పుట్టలు ఉన్న ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## పెర్ల్ ఇన్‌ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్‌లో పచ్చదనపు మెరుపులు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

పెర్ల్ ఇన్‌ఫినిటి ఇంటరే ్నషనల్ స్కూల్‌లో శుక్రవారం ఎల్లోడే కార్య్ర కమం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా విద్యార్థులు ఎల్లో రంగు దుస్తులను ధరించడమే కాక ుండా ఎల్లో రంగు బొమ్మలను రకం ˇకాల ఆకారాలతో తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజశేఖర్, స్పెషల్ ఆఫీసర్ డిసి,ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లో రంగు




ప్రాధాన్యతను మరియు ఎల్లో రంగును గుర్తించడం నేరి ్పంచడం జ రిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీమతి నళినితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలిపే లక్ష్యంగా పనిచేయాలి, నల్లమోతు భాస్కర్‌రావు

## పలు పార్టీల నుండి బిఅర్ఎస్‌లో చేరిక

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*

తన గెలుపే లక్ష్యంగా బిఅర్ఎస్ ముఖ్యకార్యకర్తలు పనిచేయాలని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. శుక్రవారం పట్టణంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో అడవిదేవులపల్లి మండలం నల్లమిట్టతండా,సారెగూడెం గ్రామాలకు చెందిన 70మంది గ్రామ సర్పంచ్ మేరావత్ సామ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాభీ కండువాలు కప్పి స్వాగతించారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండా గ్రామసర్పంచ్ ధరావత్ రామచంద్రునాయక్,ఎంపిటిసి ధనావత్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో 80మంది ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. సిపిఎం పార్టీకి చెందిన ఉపసర్పంచ్ తావూనాయక్‌తో పాటు బాబు,కాంగ్రెస్‌కు చెందిన అశోక్, భాస్కర్, నాగరాజు, నవీన్, ప్రవీణ్, భగత్, రంగా, వెంకటేష్, నాగేందర్, అనిల్,



సురేష్, హన్మంతు, నగేష్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్‌పిటిసి కుర్రా సేవ్యానాయక్, ఎన్‌బిఅర్‌ఎఫ్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, కుర్యాతండా సర్పంచ్ సూర్యానాయక్, మాజీ ఎంపిటిసి రాందాసు, గ్రామశాఖ అధక్షులు రమావత్ తావూర్యా, ధనావత్ మౌలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బిఆర్ఎస్‌లోకి అమరేందర్‌రెడ్డి చేరిక

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*

టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి ఈనెల 18న హైద్రాబాద్‌లోని కెటిఆర్ సమక్షంలో బారాసలో చేరనున్నట్లు ప్రకటించారు. శుక్రవారం స్థానికంగా అయన నివాసగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ మార్పుపై తెలిపారు. 2007లో అమరేందర్‌రెడ్డి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయ ప్రవేశం చేశారు. 2009లో పిఅర్‌పి నుండి మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా చేసి స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి (నాటి టిఅర్ఎస్)లో చేరి మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసేందుకు అమరేందర్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014లో టిఅర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం 2018లో టిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ టికెట్ లభించకపోవడంతో కాంగ్రెస్‌పార్టీలో చేరి టికెట్ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. నాటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం తిరిగి తనవంతు ప్రయత్నాలు చేసినప్పటికీ టికెట్ లభించకపోవడంతో అసంతృప్తిగా ఉన్న అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం రాజీనామా ప్రకటించారు. ఈనెల 18న తిరిగిన బిఅర్ఎస్‌లో చేరుతున్నట్లు, బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ సమక్షంలో చేరునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, పార్టీ కోసం పనిచేసిన తనను కాదని ఇతరులకు టికెట్లు అమ్ముకున్నారని అరోపించారు. మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే పల్లెల అభివృద్ధి

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు**

*వేములపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

బిఅర్ఎస్ పాలనలోనే పల్లెల అభివృద్ధి సాధించాయని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలంలోని మొల్కపట్నం, సల్కునూరు, మంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఅర్ఎస్ ప్రగతియాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు, యువతీ యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వీధుల్లో బారులు తీరారు. పలువురు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు నుదుట తిలకందిద్ది మంగళహారతి ఇచ్చి పూలమాలలు వేసి అభిన ందిం చారు.గ్రామాల్లో దేవా యాలు, బొడ్రాయి వద్ద ఎమె మ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి ఇం ్గగు మంగమ్మవెంకటయ్య, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు నా మిరెడ్డి కరుణ ాకర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బఅర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని నియోజకవర్గంలో ప్రజలు అధిక మెజారిటీతో గెలిపిస్తూ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన ఎన్నికల మేనిఫెస్టోతో మూడోసారి ఆలేరు గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో నియోజకవర్గంలో జరిగింది ఏమి లేదని, సకల జనుల త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని అన్నారు.

## తల్లి విజయాన్ని కాంక్షిస్తూ తనయల విస్తృతప్రచారం

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో శుక్రవారం ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలవాలని ఆమె కుమార్తెలు అంజనీరెడ్డి, హర్షితరెడ్డిలు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇంటింటికి వెళ్ళి ప్రచారాన్ని నిర్వహించి, ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, కో.ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ షరీఫ్, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సాగర్ల వాణి పరమేష్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్, ఏఎంసీ డైరెక్టర్లు, అన్ని గ్రామాల, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

*త్రిపురారం,17నవంబర్,ప్రభాతవార్త:*



ప్రజల ఆకాంక్షలు నెరవేరడంతోపాటు సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ట్రైకార్ చైర్మన్ ,నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రజలకు వివరించారు. అదేవిదంగా భారాస అభ్యర్థి నోముల భగత్ సతీమణి భవాని మండలంలోని కుంకుడు చెట్టుతండా, పానుగోతు తండాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మాద ధనలక్ష్మి,వనజ, ఉప సర్పంచ్ సురేష్, పకీర నాయక్, రాందాస్ నాయక్, గోవింద్ నాయక్, ఝాన్సీ, తదితరులు ఉన్నారు.

## ప్రగతిపథకంలో గ్రామీణ ప్రాంతాలు

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త*

బిఅర్ఎస్ హయంలోనే గ్రామీణ ప్రాంతాలు ప్రగతిపథకంలో ముందుకు సాగుతున్నాయని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని జేత్యాతండా, సౌమ్యతండా,పచ్చారిగడ్డ, అదర్శనగర్, దొండవారిగూడెం, తక్కెళ్లపాడ్‌తండా, కోడెబండతండా,దుబ్బతండా, జగ్యాతండా, సుబ్బారెడ్డిగూడెం తదితర ప్రాంతాలల్లో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారప్రగతి యాత్ర జరిగింది. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, అభిమానాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఎమ్మెల్యేను పూలమాలలతో, శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచులు పాశం నర్సింహ్మారెడ్డి,చౌగాని బిక్షంగౌడ్, ఎలకాని సుజాతరమణ, భూక్యా సైదమ్మ, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, ఎంపిటిసి పాశం హైమావతి, ఉపసర్పంచ్ చిర్ర మల్లేష్‌యాదవ్, మాజీ సర్పంచులు, వార్డుసభ్యులు, అధ్యక్ష,కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా నిలవండి నల్లమోతు జయ

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు అండగా నిలిచి, గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ కోరారు. శుక్రవారం పట్టణంలోని శరణ్యగ్రీన్‌హోమ్స్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. మహిళా సంక్షేమం కోసం బిఅర్ఎస్ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన పేద మహిళలకు రూ.3వేల జీవనభృతి కల్పించి అదుకునేందుకు సౌభాగ్యలక్ష్మి పథకం తీసుకరావడం జరిగిందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి, తన భర్త భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి: గొంగి సునీత మహేందర్ రెడ్డి

<ins>మోటకొండూర్ ప్రభాతవార్త:</ins>

మోటకొండూర్ బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని వర్టూరు, దుర్శిగానిపల్లి, చందపల్లి, చామాపూర్, తెర్యల గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని అన్నారు. ఈనెల 30వ తేదీన జరగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రమంతా బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుందని, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, ఆలేరు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన తెలిపారు. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్లె నరేష్‌లు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య, సర్పంచులు సుదగాని సత్తమ్మ,



దూదిపాల మున్ని, చామకూర అమరేందర్ రెడ్డి, పంజాల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దూదిపాల రవీందర్ రెడ్డి, సూదగాని రాందాస్, దూదిపాల అరవింద్ రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, పైళ్ళ పాండురంగారెడ్డి, పన్నాల నవీన్ రెడ్డి, నల్ల కృష్ణారెడ్డి, కౌకుంట్ల శ్రీకాంత్ రెడ్డి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, బోట్ల నరసింహా, గంధమల్ల మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో గణపతి హోమం

<ins>భువనగిరి ప్రభాతవార్త:</ins>

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్‌లో బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి వారి కుమారుడు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ప్రధాన కాంతి వర్యులు ఆశీస్సులతో నరేందర్ శర్మ పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపకులు, ఆది చైర్మణ అయిత రాములు ఆధ్వర్యంలో 18వ మండల పూజ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు గణపతి హోమం జరిగింది ఉదయాస్తమానం పూజలు, నవాభిషేకాలు, ధ్వజ కోడి సహస్ర లింగార్చన, నర్మదా నదిలో ఉండి అతి విలువైన సాలగ్రాహ్ లింగాలతో గణపతి హోమం నిర్వహించారు. పడిపూజ దాతగా న్యాయవాది నరేంద్ర ప్రసాద్ సుమారు 60 మంది అయ్యప్ప స్వాములు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లుర ఉపాధ్యక్షులు గాది శ్రీనివాస్, చింత రవీంద్ర, ఎర్రం రాజశేఖర్, మాజీ చైర్మన్ మంచాల



ప్రభాకర్, అయ్యప్ప స్వామి సేవకుడు కుడుత్యాల నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బేగంపేట హై స్కూల్ విద్యార్థినికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

<ins>రాజాపేట ప్రభాతవార్త:</ins>



సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో రాజాపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నల్ల శ్రావణి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపిక అయింది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన నల్ల శ్రావణిని ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, ఎస్ఎంసీ చైర్మన్ నీల రమేష్, గ్రామ పెద్దలు బోగ హరినాథ్ తదితరులు అభినందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్నెమల్ల రాములు తెలియజేశారు.

## రాజాపేటలో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

<ins>రాజాపేట ప్రభాతవార్త:</ins>

రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రజక వాడలో, మెయిన్ రోడ్డులో ఓటర్లను కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో రాజాపేటలోని నాయకులు పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దాత నాళ్ళ శేఖర్ దంపతుల ప్రత్యేక పూజలు

<ins>రాజాపేట ప్రభాతవార్త:</ins>



రాజాపేట మండల కేంద్రంఓలని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో దాత ఆధ్యాత్మిక చింతన గల నాల్ల శేఖర్ పద్మ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వివాహ దినోత్సవం పురస్కరించుకొని ఆలయంలోని శ్రీ రామ, కృష్ణ, సాయి, హనుమాన్, వినాయక మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అష్టోత్తర పూజలు నిర్వహించారు. శేఖర్ పద్మ దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు, ఆలయ భక్తులు, మండలంలోని పలువురు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన పోచంపల్లి విద్యార్థినిలు

<ins>భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:</ins>

బుధవారం నడిగూడెంలో జరిగిన 67వ ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషాన్) జిల్లా స్థాయిలో ఫుట్‌బాల్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్(జీ) పోచంపల్లి నుండి అండర్-17 నుండి ఎన్.అక్షయ, ఈ.ఐశ్వర్య, అండర్ 14 కేటగిరిలో ఎంపిక అయ్యారు. వీరు త్వరలో గద్వాల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి హాజరవుతారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీ.కవిత, ఉపాధ్యాయబృందం పాఠశాల విద్యార్థులను అభినందించారు.




## కో-ఆపరేటివ్ ట్రైనింగ్ శిక్షణలు పూర్తి

<ins>తుర్కపల్లి ప్రభాతవార్త:</ins>

సహకార సంస్థలోని ఉద్యోగులు తమ సంస్థల్లో మహాజన సభ సమావేశం తీర్మానం, సహకార చట్ట ప్రకారం నాబార్డ్ మార్గదర్శకాల ప్రకారం చేయవలసిన సహకార నిర్వహన డిప్లమా 6 నెలల కోర్సు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ గన్ఫొండరీ హైదరాబాదు నందు జూన్ 26 నుండి నవంబర్ 14 వరకు సహకార సూత్రాలు బ్యాంకింగ్ నిర్వహన చట్టము అకౌంట్స్ ఆడిట్ కంప్యూటర్ బోధనలతో నిర్వహించబడినది. ఈ కోర్సులో తుర్కపల్లి మండల సహకార సంఘం సిబ్బంది భాగ్యలక్ష్మి శిక్షణా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలు సరిగ్గా క్రమంగా నిర్వహించే క్రమంలో పై అంశాల పట్ల సంస్థ అభివృద్ధి సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడి సహకార ఉద్యమం బలోపేతం అవుతుందని అన్నారు.

## వైన్ షాపులపై ఆకస్మిక తనిఖీ

<ins>భువనగిరి ప్రభాతవార్త:</ins>



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం సరఫరా జరుగుతున్నదని సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు వైన్ షాపులను అకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఎన్నికల వ్యయ తిలకులు రాజేష్ కుమార్ పట్టణంలోని ఎస్‌వి, సితార వైన్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలు జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, సిఐ నాగిరెడ్డి, సాయి కిరణ్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాలకు తరలిన బేడ బుడగజంగాలు

<ins>భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:</ins>



పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం భువనగిరిలో శుక్రవారం జరుగుతున్న బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళనానికి మండల అధ్యక్షుడు రేవల్లి యాదగిరి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యాదగిరి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతం రంగయ్య, కొండపల్లి సత్తయ్య, రేవల్లి శివ, కప్పెర సత్తయ్య, కప్పర బిక్షపతి, రాసునూరు యాదగిరి, పర్వత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బూతుల వారీగా ప్రచారం చేయాలి

<ins>రాజాపేట ప్రభాతవార్త:</ins>

రాజాపేట మండల కేంద్రంలో బూతుల వారీగా 100 మంది ఓటర్లకు ఒక ఏజెంట్‌లు పగడ్బందీ ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరాలని రాజాపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం కోరారు. శుక్రవారం రాజాపేట పార్టీ కార్యాలయంలో ఆయన బూతు ఏజెంట్లు 100 మంది ఓటర్లకు చొప్పున గల ఏజెంట్లకు పలుకు సలహాలు సూచనలు అందజేశారు.

# కుల వృత్తులకు జీవం పోసింది బీఆర్ఎస్

**ఆలేరు, నవంబర్ 17,**

ప్రభాతవార్త: కుల వృత్తుల వారికి జీవం పోసింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో స్తానిక దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ ఇంచార్జి బూడిద బిక్షమయ్యగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని, చెట్టు పన్ను పేరుతో గౌడ కులస్తులను ఇబ్బందులు ఎదురుకున్నారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చెట్టు పన్నును రద్దు చేశారని తెలిపారు. ప్రస్తుతం కుల వృత్తిని ఆధారంగా చేసుకొని గౌడ కులస్తులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. మనం ఆర్థికంగా ఎదగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ



అధ్యక్షులు పుట్ట మల్లేస్, జెడ్‌పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, గడ్డమీది రవీందర్‌గౌడ్, గౌడ సహకార సంఘం అధ్యక్షులు గానగని శంకర్, నియోజకవర్గం సోషల్ మీడియా మొగులగాని మల్లేస్ పాల్గొన్నారు.

## పార్టీ జెండాను అవమానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

**నూతనకల్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

పార్టీ జెండాను అవమనానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కుక్కల గణేష్ గురువారం బీఆర్ఎస్ పార్టీ జెండాను కాలితో తొక్కి అవమానపరచడంతో పాటు గ్రామంలో రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే విధంగా ప్రవర్తించడంతో అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలోని రాజకీయ పార్టీ మధ్య గొడవలు పెట్టే విధంగా వారికి ద్వేషాలు కలిగించే విధంగా ప్రవర్తించవద్దని, రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు సామాజిక మధ్యమాలలో అణుచిత వ్యాఖ్యలు కానీ సందేశాలు గాని ఏ రాజకీయ పార్టీని అవమానపరిచే విధంగా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పంపకూడదని ఎవరైనా అలా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



## కెసిఆర్ ఆలోచనల నుండి పుట్టింది కాళేశ్వరం ప్రాజెక్టు

**నాగారం 17 ప్రభాతవార్త**

కెసిఆర్ ఆలోచన నుండి పుట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఏడారి లాగా ఉన్న ఈ ప్రాంతాన్ని గోదావరి జలాలతో నింపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాకముందు తుంగతుర్తి నియోజకవర్గం ఎంతో వెనకబడి ఉందని నేడు అన్ని విధాల అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేసి మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ బిజెపి మాయలో పడింది ఓట్లు వేస్తే నియోజకవర్గం మరోసారి వెనకబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, కడియం పరమేశ్వర్,



రాంరెడ్డి, సర్పంచ్‌లు నరసింహారెడ్డి, పుష్పమాల, సత్తిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు లింగయ్య, నవీన్, మహేష్, నాయకులు కల్లెట్లపల్లి శ్రీనివాస్, సతీష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అమ్మకం, కేసీఆర్‌కు ఓటేస్తే నమ్మకం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ ఓటేస్తే అమ్మకం .. కేసిఆర్‌కు ఓటేస్తే నమ్మకం అని తుంగతుర్తిలో జరుగుతున్న ఎన్నికలు ఉద్యమనాయకులకు, ఉద్యమ ద్రోహులకు పదవుల కోసం ఆశపడే వారికి, ప్రజల కోసం పరితపించే వారికి జరుగుతున్నవని మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. గత 10 సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న తుంగతుర్తిని కులాల కుమ్ములాటలు పెట్టి ఆగం చేయడానికి వస్తున్న నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలకు అతీతంగా పరిపాలిస్తున్న ఎమ్మెల్యే గాధరి కిషోర్‌ను గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలోకి రిటైర్డ్ ఎంఈవో,ఉపాధ్యాయులు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో మోత్కూరు మండలానికి చెందిన రిటైర్డ్ ఎంఈవో, రిటైర్డ్ టీచర్‌లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో మన్నే అంజయ్య, రిటైర్డ్ ఎంఈవో దయాకర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ కొప్పుల రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్‌లు ఉండగా వీరికి ఎంపీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి చేరికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పైళ్ళ సోమిరెడ్డి, టీపీసీసీ నాయకుడు ఈటీకాల చిరంజీవి, బీసు మల్లికార్జున్, బీసు బాష, గుండు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




## పసునూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం

**నాగారం 17 ప్రభాతవార్త**



తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు వివరించారు. ముచ్చటగా మూడోసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేష్, సర్పంచ్ వేల్పుల సాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కృష్ణ, మండల నాయకులు కంచరి విజయ్, దొంతమళ్ల వెంకన్న, కనకం మల్లయ్య, వార్డు మెంబర్స్ చిత్తలూరి వెంకన్న, సోమయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**నాగారం 17 ప్రభాతవార్త**



ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాగారం సర్కిల్ సిఐ శివశంకర్ అన్నారు. గురువారం రాత్రి నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల నియమావళిపై ప్రజలకు రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకోని వ్యక్తిగతంగా కానీ రాజకీయంగా గాని రెచ్చగొట్టే విధంగా ఎవరైన ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు కట్టుబడి పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైన గొడవలు జరిగితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎర్ర సైదులు, సర్పంచ్ నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## 10 లీటర్ల నాటుసారా పట్టివేత

**కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆంగోతు తండా గ్రామపంచాయతీకి చెందిన మహిళ ఆంగోతు హంజ భర్త బిచ్చ శుక్రవారం నాడు 10 లీటర్ల నాటుసారాను కొండమల్లేపల్లికి తరలిస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసులు తనిఖీ చేసి నాటుసారాను సీజ్ చేసి సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# పోలింగ్ స్టేషన్‌లో వసతులు పూర్తిచేసుకుని ఇంటింటికి ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు జండగి**



భువనగిరి ప్రభాతవార్త: పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు పూర్తి చేసుకోవాలని, ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, వాటితో పాటు ఓటర్ గైడ్, సి-విజిల్ యాప్ అవగాహన కరపత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రాజాపేట మండలంలోని రేణిగుంట జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని 102, 103 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని, ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా క్షేత్రస్థాయిలో ఓటర్ స్లిప్పులు, ఓటర్ గౌడ్ అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలనే అవగాహన క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.



# మునుగోడు నియోజకవర్గ ఓట్లు

**చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:**

మునగోడు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,52648 మంది. వీరిలో పురుషులు 1,26,223 మంది ఓటర్లు,మహిళా ఓటర్లు 126421మంది. ఇతరులు 04మంది ఓటర్లు ఉన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో పురుషులు31362 మంది ఓటర్లు ఉండగా, మహిళలు 31506, ఇతరులు 01 ఉన్నారు. నారాయణపురం మండలంలో పురుషులు 19390మంది, మహిళా ఓటర్లు 19152మంది ఉన్నారు. మొత్తం 38542మంది ఉన్నారు.మునుగోడు మండలంలో పురుషులు 18483 మంది ఓటర్లు ఉండగా,మహిళా ఓటర్లు 18332మంది ,ఇతరులు 01ఉన్నారు. మొత్తం 36816మంది ఓటర్లు ఉన్నారు. చండూరులో 17348 పురుషులు ఓటర్లు, మహిళా ఓటర్లు 17270మంది, ఇతర ఓటర్లు 01,మొత్తం 34619మంది ఓటర్లు ఉన్నారు. మర్రిగూడ మండలంలో పురుష ఓటర్లు 14661మంది , మహిళా ఓటర్లు 14919మంది ఉండగా,మొత్తం ఓటర్లు 29580. అదేవిధంగా నాంపల్లి మండలంలో పురుషుల ఓటర్లు 17343 ఉండగా, మహిళా ఓటర్లు 17,778మంది ,ఇతర ఓటర్లు 01 ఉన్నారు.మొత్తం ఓటర్లు 35,122 మంది ఓటర్లు ఉన్నారు. గట్టుప్పల్ మండలంలో 7636 పురుషులు ఓటర్లు, మహిళా ఓటర్లు 7464మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 15,100 ఉన్నారు.




# బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి: బొల్లం మల్లయ్యయాదవ్





మోతె, నవంబర్ 17, ప్రభాతవార్త: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మోతె మండలంలోని నామవరం, రాఘవపురం, రాఘవపురం ఎక్స్ రోడ్, లాల్ తండా, బల్లుతండా, సిరికొండ, రావిపహాడ్, అప్పన్నగూడెం, రాంపురం తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసీఆర్ కొట్లాది మంది సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలుచేశారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, బీసీబంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయలు అందిస్తామని, వికలాంగుల పింఛను 6 వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. కావున ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కన్నంత రెడ్డి, శశిదర్‌రెడ్డి, పచ్చిపాల వేణుమాదవ్, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, బీఆర్‌ఎస్ నాయకులు ఆరె లింగారెడ్డి, ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మిక్కిలినేని సతీష్, సొసైటీ చైర్మన్లు వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జాన్‌పాషా, కారింగుల శ్రీనివాస్, డి. నరేష్, ఎం. మధుసుదన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, గుండాల గంగులు, గాంధీ, కోటేష్, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్వి సహస్రకు తైక్వాండోలో గోల్డ్‌మెడల్

**చండూరు,17నవంబర్,ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన స్కూల్ గేమ్ సెలక్షన్స్‌లో తైక్వాండో క్రీడలో చండూరుకు చెందిన బోనగిరి అన్వీ సహస్ర బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా చండూరు సిఐ ఎ.వెంకటయ్య శుక్రవారం అన్వీసహస్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నాగిళ్ల రమేష్, జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ గోలి అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ సిహెచ్ ఏక స్వామి, జయసింహ, తదితరులు ఉన్నారు.

# నేడు మోత్కూరు మండలంలో పర్యటించనున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గాధరి కిషోర్



మోత్కూరు, ప్రభాతవార్త : మోత్కూరు మండలంలో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ పర్యటించనున్నట్లు మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పొన్నపోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉదయం 8 గంటలకు అనాజీ పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, 9 గంటలకు బుజీలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని, 10 గంటలకు కొండగడప గ్రామంలో ఎన్నికల ప్రచారంలో,11 గంటలకు పాటిమట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని తెలియజేశారు. అదే విధంగా సాయంత్రం 4 గంటలకు పొడిచెడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో, 5 గంటలకు పాలడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో, 6 గంటలకు దత్తప్పగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారని అన్నారు.

# జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు**



సూర్యాపేట, నవంబర్ 17, ప్రభాతవార్త : ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఈసీఎల్ నుండి మరో 570 అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని కలెక్టర్, ఎన్నికల అదికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాంలో బియులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదారాబాద్ ఈసిఎల్ నుండి కంటైనర్లో 57 ఐరన్ బాక్స్‌లలో 570 బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని, గోదాంలో పోటీ అభ్యర్థులు,పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంలో భద్రపరిచామని అన్నారు.తదుపరిచర్యలకై త్వరలోఎఫ్ఎల్‌సీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఐటి దాడులను వెంటనే అపేయాలి

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త**

అయకట్టు ప్రాంతంలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం వరికోతలు జరుగుతున్న తరుణంలో రైస్‌మిల్లులను టార్గెట్ చేస్తూ అదాయపన్నుశాఖ అధికారులు గత రెండు రోజులుగా చేపట్టిన సోదాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. సాగర్ అయకట్టు పరిధిలో సాగునీరు విడుదల చేయకపోవడంతో పాటు, తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పంటలను అమ్ముకునేందుకు ఐటి దాడుల నేపథ్యంలో రైస్‌మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లు పదుల సంఖ్యలో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో రైస్‌మిల్లర్స్ ద్వారా డబ్బులు మార్పిడి జరుగుతున్న సమాచారంతో గత రెండు రోజులుగా మిర్యాలగూడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని రైస్‌మిల్లుల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయాయి. గతంలో ధాన్యం విక్రయించిన రైతులు డబ్బుల కోసం మిల్లుల వద్ద పడికాపులు కాస్తున్నారు. ఐటి దాడుల విషయం తెలియని రైతులు ధాన్యం లోడ్‌తో పలు మిల్లుల వద్ద నిరీక్షిస్తున్నారు. ప్రస్తుత సీజన్లో వరి కోతల కొరకు అవసరమైన యంత్రాలు రాకపోవడంతో పాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో రైతుల్లో గుబులు మొదలైంది. దీనికి తోడు ఐటి దాడులంటూ మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్స్ దిగుమతి చేసుకోకపోవడంతో పచ్చి సరుకు (ధాన్యం) అగమయ్యే పరిస్థితి నెలకొందని పలువురు రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ధాన్యం కొనుగోలుకు ఐటి దాడులకు ముడిపెట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.